aglasem.com

FOR KARNATAKA CLASS 10 PREPARATION

Karnataka SSLC Model Question Paper 2027 for Telugu First Language (Paper 2)

EXAM	YEAR	TYPE	SUBJECT
Karnataka Class 10	2027	Sample Paper	Telugu

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ

6ನೇ ಅಡ್ಡ ರಸ್ತೆ ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು - 560003

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

Malleshwaram, Bengaluru-560003

2025-26 ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆ ಪತ್ರಿಕೆ

S. S. L.C MODEL QUESTION PAPER---2 ---2025-26

ವಿಷಯ: ಪ್ರಥಮ ಭಾಷೆ- ತೆಲುಗು

Subject : First Language – TELUGU

సమయ : 3 గంటే 15 నిమిషగలు]. ವಿಷಯದಕೋಡ್ : 04- L

గరిష్ఠఅంకగలు : 100] SubjectCode : 04-L_____-_

విద్యార్థులకు సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్న పత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ప్రశ్న లకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
3. కుడివైపు మార్జిన్ లోఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడినగరిష్ఠఅంకములు/మార్కులనుసూచించును.
4. ప్రశ్న పత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠసమయాన్ని ప్రశ్నపత్రి పైభాగంలోసూచించడమైనది. అందులో ప్రశ్న పత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

Edit with WPS Office

I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరైన జవాబులు ఎన్నుకొని వాటి క్రమాక్షరముతో పాటు రాయండి: 6X1 = 6

1. విజయోత్సాహము -- ఇది ఈ సంధి యగును.

ఎ) వృద్ధి సంధి. బి) యణాదేశ సంధి.

బి) గుణ సంధి. డి) సవర్ణదీర్ఘ సంధి.

2. కష్టనష్టాలు -- ఇది ఈ సమాసమగును.

ఎ) ద్వంద్వ సమాసం. బి) ద్విగు సమాసం

సి)తత్పురుష సమాసం. డి) కర్మధారయ సమాసం.

3. ఆకాశం ,వస్త్రం ,దూది వీటికి నానార్థములనిచ్చు పదం.

ఎ) అంబరం. బి) సంబరం.

సి) భంభరం. డి) గగనం.

4. గుడి, బడి ,పుస్తకం, పలక -- ఇందులో గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.

ఎ) పలక. బి) బడి.

సి) పుస్తకం. డి) గుడి.

5. ఆ ,ఈ ,ఏ లను ఇలా పిలుస్తారు.

ఎ) గుణములు. బి) త్రికములు.

సి) యణ్ణులు. డి) వృద్ధులు.

6. డు ,ము ,వు లు -- ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు.

ఎ) ప్రథమా. బి) ద్వితీయా.

సి) తృతీయా. డి) చతుర్థీ.

II. కింది వాటికి పద సంబంధాలను రాయండి. 4X I = 4

7. లింగ ,వచన, విభక్తులు లేనిది -- అవ్యయం ; గుణములను తెలుపునది -- _____.

8. స్థిరము -- తిరము ; రాక్షసులు -- _____.

9. ధర్మం X అధర్మం ; పవిత్రం X _____.

10. పాషాణం = రాయి ; ధేనువు = _____

Edit with WPS Office

III. కింది వానికి ఒక వాక్యం లో జవాబులు రాయండి: 7X I = 7

11. గంగా స్నానం ఎలాంటిది ?

12. ఇందు బింబానన ముఖంపై చీకటి ఏమి చేసింది ?

13. సర్వ సుఖదుఃఖములకు మూల కారణమేది ?

14. కల్పన జన్మస్థలమేది ?

15. ఇన్ఫోసిస్ అధినేత ఎవరు ?

16. రేపు మీద చూపు ఉన్నది ఎవరికి ?

17. తల్లి దాస్య విముక్తికై అమృతం తెచ్చి ఇచ్చినది ఎవరు?

IV. కింది వానికి మూడు లేదా నాలుగు వాక్యాల్లో జవాబులు రాయండి: 10X 2 = 20

18. హంపి ఎలా కనబడుతోంది ?

19. కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?

20. ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి?

21. వాణి నా రాణి అని సగర్వంగా చెప్పుకున్న కవి ఎవరు ? ఆయన రచనలేవి ?

22. మిత వ్యయాన్ని ఎలాంటి వ్యక్తి సాధించగలడు ?

23. స్వయం ఉపాధిలోని దశలెన్ని? అవి ఏవి ?

24. ఏవి ఉత్తరోత్తర బలీయాలు ?

25. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

26. "పెద్దల మాట చద్దిమూట "అని ఎందుకంటారు ?

27. ఆశువుగా పద్యాన్ని చెప్పడానికి ఏమేమి ఉండాలని పెద్దన చెప్పాడు ?

V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనాదులను తెలపండి: 2X 3 = 6

28. శ్రీ దేవులపల్లి రామానుజరావు.

29. ఎర్రా ప్రెగ్గడ .

Edit with WPS Office

VI. కింది పద్య పాదమునకు ఘనవిభజన చేసి యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము: 1X3 = 3

30. ఆగు మటంచు మేఘు నినదార్భటి విన్వడ హర్ష భావనా .

VII . కింది వాక్యము నందలి అలంకారములు వివరించండి: 1X 3 = 3

31. సీత ముఖము చంద్రబింబం వలె అందంగా ఉన్నది.

VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి,: 1X 3 = 3

32. సాధనమున పనులు సమకూరు ధరలోన.

(లేదా)

చిత్త శుద్ధి లేని శివపూజ లేలరా

IX. కింది సందర్భములను వివరించండి: 6X 3 =18

33. వనధి లోపల లంక వడిగూల గంటి .

34. ఏమిటికి నాకు నీదు వృధా మాధురి.

35. ఎటుల వన్నియ దెచ్చెదొ నాకు పుత్రికా!

36. జీవిత కాలమంతా తపస్సు చేసిన తపస్విని

37. అప్పటినుండి తిరోగమనం అన్నమాటకు చోటే లేదు.

38. ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!

X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి: 1X 4= 4

39. ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు

విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు

పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు

మూర్తి త్రయా రూపమును గొంటి వీవు!

XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి: 1X 4 = 4

40. భూషలు గావు ----------

- ---

Edit with WPS Office

---------- నశియించుచున్నియున్.

(లేదా).

ఆకాశంబును భూమియున్----------

,----------

----------యనంతా భక్త చింతామణి !

XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండింటికి ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి: 4x 2 = 8

41. ఆవు దూడకు చెప్పిన హితవచనాలను తెలపండి.

(లేదా)

వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

42. నాగలోకంలో భీమునికి కలిగిన సత్కారాన్ని వివరించండి.

(లేదా)

దుర్యోధనుని దుష్ట స్వభావాన్ని గురించి తెలపండి.

XIII. కింది గద్యాన్ని చదివి దిగువన ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను రాయండి: 1X4=4(2+2= 4)

43. జాతీయోద్యమ కవిత్వాన్ని పుష్కలంగా రచించిన కవి రాయప్రోలు సుబ్బారావు గారు. నాదు జాతి ,నాదు దేశం,నాదు భాష అని ప్రబోధించారు. గురజాడ అప్పారావు గారి దేశభక్తి గేయం మొదలుకొని ఎందరో కవులు తమ సాహిత్యంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు.

జాతి సౌభాగ్యమే తన లక్ష్యం అంటూ సాగిన గాంధీజీని ఆదర్శంగా, తెలుగు కవులు వర్ణించారు. బసవరాజు అప్పారావు రచించిన స్వరాజ్యలక్ష్మి పెండ్లి, కొల్లాయి గట్టితే నేమి లాంటి గేయాలలో గాంధీజీని కీర్తించారు. విదేశీ వస్తు బహిష్కరణలో కవుల ఆత్మల్లో గిరగిరా తిరిగింది రాట్నం. తిప్పవే రాట్నమా దేశ చక్రంబు అంటూ దువ్వూరి గారు చక్కని

Edit with WPS Office

పాట రాశారు. గడియారం వారి శివ భారతం, రాజశేఖర శతావధాని వారి రాణా ప్రతాప సింహ చరిత్ర భారత జాతీయతను ఉన్నత శిఖరాలకు చేర్చినవి.1905 లో జరిగిన బెంగాల్ విభజన దేశంలో జాతీయోద్యమ స్ఫూర్తి ఆకాశాన్ని అంటేందుకూ దోహదం చేసింది. తెలుగు కవులు తమ తమ రచనలలో ప్రజల స్వాతంత్రకాంక్షను రగిలించారు.

ప్రశ్నలు:

అ) భారత జాతీయతను ఉన్నత శిఖరాలకు చేర్చిన రచనలేవి?

ఆ) జాతీయోద్యమం గురించి రాయప్రోలు ఏమని ప్ర. బోధించారు?

XIV. కింది వానిలో ఒక దానికి లేఖ రాయండి: 1X 5 = 5

44. ఇటీవల మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయుము.

(లేదా)

మీ పాఠశాలకు కనీస సౌకర్యాలను కల్పించమని కోరుతూ విద్యా శాఖాధికారి గారికి లేఖ వ్రాయుము.

XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసము రాయండి: 1X5= 5

45. గ్రంథాలయాలు

(లేదా)

విద్యార్థులు--క్రమశిక్షణ.

Edit with WPS Office